ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 18-11-2025 | పేజీలు: 16



- సత్ఫలితాలు ఇస్తున్న పోలీసు అక్క కార్యక్రమం
- వారంలో జిల్లా వ్యాప్తంగా 53 కార్యక్రమాలు, 12 ఫిర్యాదుల స్వీకరణ
- 8 ఈ పెట్టి కేసులు, 4 కౌన్సిలిం గ్ లు పోలీస్ అక్క ద్వారా ఫి ర్యాదులు
- ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులచే పోలీస్ అ క్క కార్యక్రమం
- బాలికలు ధైర్యం, సాహసాలు, తెగువ అలవర్చుకోవాలి
- ఈవ్ టీజింగ్, ఫోక్సో, హరేస్మెం ట్, వేధింపులు అంశాలపై వి ద్యార్థులకు అవగాహన
- ఎలాంటి సమస్యలు ఉన్న షీ టీం 8712659953 నంబర్ కు సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే లా కృషి చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17, (ప్రజా జ్యోతి)**

బాలికలు గొప్ప లక్ష్యాలను ఏ ర్పరచుకొని వాటిని కష్టపడి సాధించే దిశగా కృషి చేయాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమ వారం మధ్యాహ్నం స్థానిక కలె క్టర్ చౌరస్తా లో గల బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పా టుచేసిన పోలీసు అక్క కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ పాల్గొని వి ద్యార్థులకు పలు సూచనలు చేశారు. బాలికల కళాశాల లో విద్యార్థినిలు వరుస క్రమంలో జిల్లా ఎస్పీకి పూలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించా రు. జిల్లా ఎస్పీ, డిఐఈఓ, ఆది లాబాద్ డిఎస్పి, జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. మొదటగా సామూ హికంగా విద్యార్థులు అధికారు లు కలిసి జాతీయ గేయాన్ని ఆలపించి కార్యక్రమాన్ని మొద లుపెట్టారు, మొదటగా కళాశా ల విద్యార్థినిలు దేశభక్తిని చాటే లా పలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. తదు పరి విద్యార్థినులు జిల్లా ఎస్పీ పై ప్రశంసల వర్షం కురిపిస్తూ వారు చేసిన కార్యక్రమాలను, జిల్లా ప్రశాంతంగా శాంతి భద్ర తల సమస్యలు తలెత్తకుండా నిర్వహిస్తున్న తీరును, రౌడీల పట్ల, ప్రజలను మోసం చేస్తున్న నేరగాళ్ల పట్ల, భూ కబ్జాదారుల పట్ల జిల్లా ఎస్పీ వ్యవహరిస్తు న్న తీరును అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీక రించడం జిల్లాకు వరంగా భా వించారు. ఈ సందర్భంగా వి ద్యార్థుల ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత వారం రోజు లుగా జిల్లా వ్యాప్తంగా 53 పో లీసు అక్క అనే కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వి ద్యార్థులు



13 లో

## ఆన్ లైన్ నమోదు ప్రక్రియ త్వ రితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలేక్టర్ సోమ రాజేశ్వ ర్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 17, (ప్రజా జ్యోతి):**

జిల్లాలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రి యను త్వరితగతిన పూర్తి చే యాలని అదనపు కలెక్టర్ సో మ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఆయన ఆన్‌లైన్ ఎంట్రీలు, ప్రత్యేక కార్యక్రమం 5.0, ఎఫ్ ఆర్ ఎస్ తదితర విద్యా సం బంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ అవసరమైన అర్హతల న మోదు, ప్రత్యేక కార్యక్రమం 5.0 పురోగతి, పాఠశాల స్థా యి డేటా అప్‌డేట్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎంట్రీలను వెంటనే ముగించాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదే శాలు జారీ చేశారు. నిర్లక్ష్యం వ హిస్తే చర్యలు తప్పవని ఆయ న హెచ్చరించారు. అన్ని పాఠ శాలలు నిర్ణీత గడువులో పను లు పూర్తి చేసి, సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అదన పు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఎంఈఓలు, కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, సెక్టోరల్ అధికారు లతో పాటు సిబ్బంది పాల్గొ న్నారు.

## నేటి కెటిఆర్ జిల్లా పర్యటన విజయవంతం చేయండి

**నేరడి గొండ, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** నేడు (18 న )మంగళవారం ఉదయం బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదిలాబాద్ కు రానున్నారని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని స్థా నిక మార్కెట్ యార్డ్ కి పత్తి రైతుల సమస్యలు తెలుసుకు నేందుకు ఆదిలాబాద్ కు వస్తు న్నారని, బోథ్ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, రైతు సంఘాలు, రైతులు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ నేడు ఉదయం 8.30 గంటల నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద కెటిఆర్ కి స్వాగతం పలికే కార్యక్రమానికి సకాలంలో హా జరు కావాలని కోరారు.



## మీ సేవ కేంద్రాల దోపిడి బారి నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలి

✦ మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

✦ జిల్లా కలెక్టర్ కు విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి




**మంచిర్యాల ,17,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మీ సేవ కేంద్రాల దోపిడి బారి నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సోమవారం సమావేశమై తమ సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా లోని మీ సేవ కేంద్రాల యాజమాన్యాల దోపిడి నుంచి వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలన్నారు . ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు జిల్లాలోని మీ సేవ కేంద్రాలలో " జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్" తీసుకుంటేనే సింగరేణి పెన్షన్ దారులకు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలలో పెన్షన్ డబ్బులు జమ అవుతాయన్నారు . సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అవసరాన్ని ఆసరా చేసుకొని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చిన విధంగా, ఇష్టారీత్య ఒక్కొక్క మీ సేవా కేంద్రాల యజమానులు ఒక్కో పెన్షన్ దారు నుండి 200, 150, 100 వరకు తీసుకుంటూ చదువురాని సింగరేణి విశ్రాంత పెన్షన్ దారులను దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు . ఒక కోల్ మైన్స్ పెన్షన్ కు 50 , సిపిఆర్ఎంఎస్ లో ఉద్యోగి , అయన జీవిత భాగస్వామికి సంబంధించిన మెడికల్ హెల్త్ కార్డు " డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్" కు 75 తీసుకునే విధంగా జిల్లాలోని మీ సేవ కేంద్రాల యజమానులకు జిల్లా కలెక్టర్ గా ఆదేశాలు ఇవ్వగలరని తాము కోరుతున్నామన్నారు . ఈ సమావేశం లో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు ఏ గంగయ్య , బియ్యాల ప్రభాకర్ రావు , జెడి బీరయ్య , సి .ఎచ్ . వైకుంఠం , కె రాజిరెడ్డి , డి సాయిలు , కస్తూరి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి



**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 17 ప్రజ జ్యోతి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన షేక్ మున్నా తనకు పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండలం పూసిగూడ గ్రామానికి చెందిన గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అటవీ శాఖ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన గుగ్గవత్ దేవయ్య తన తండ్రి పేరిట ఉన్న భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన యువకులు తమ గ్రామపంచాయతీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన దుర్గం నిర్మల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం పారిగాం గ్రామానికి చెందిన కొండగుర్ల కారుబాయి తన భర్త మరణించినందున డెత్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణంలోని రిక్షా కాలానికి చెందిన ఫర్వీన్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్ష్మి తాను సాగు చేస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు

## లైసెన్స్ జారీపై ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం:

**స్థానిక గౌడ్ నాయకుల ఆరోపణలు**



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని ఖమన గ్రామానికి చెందిన పలువురు గౌడ్ సంఘం నాయకులు సమాజానికి సంబంధించిన వృత్తి లైసెన్సుల జారీ విషయంలో ఆబ్కారి ( ఎక్సైజ్) శాఖ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని స్థానిక గౌడ్ నాయకులు ఆరోపించారు. కొత్తగా తాడీ ట్యాపింగ్ లైసెన్సుల మంజూరులో అన్యాయ పద్ధతులు, ఆలస్యం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గౌడ్ సంఘం ప్రతినిధులు నిర్వహించిన సమావేశంలో మాట్లడిన నాయకులు, "మా సంప్రదాయ ఉపాధిని కొనసాగించడానికి అవసరమైన లైసెన్సులను అధికారులు ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు. అవసరమైన పత్రాలు సమర్పించినప్పటికీ, చిన్న చిన్న కారణాలు చూపుతూ మ అభ్యర్థనలను తిరస్కరిస్తున్నారు, అని తెలిపారు. అలాగే కొంతమంది అధికారులపై అవినీతి ఆరోపణలు గుప్పించారు. "లైసెన్స్ కోసం వచ్చే ప్రతిఒక్కరి నుండి రేషన్ చెట్ల పేరుతో ఆపడం సరికాదన్నారు వెంటనే గౌడ వృత్తిదారులకు గుత్తి లైసెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గౌడ గీత వృత్తిదారులు శ్రమతో జీవనం సాగించే వర్గం. ఇలాంటి అన్యాయాలు మాకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి," అని నాయకులు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. లేనియెడల అవసరమైతే పెద్ద స్థాయి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## రామగుండం కమిషనరేట్‌లో రోడ్డు భద్రతా చర్యలు వేగం

**ప్రమాదాల నియంత్రణకు సీపీ అంబర్ కిషోర్ ఝా పర్యటన**

**బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు - నివారణ చర్యలకు దిశానిర్దేశం**

**జైపూర్: నవంబర్ 17(ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం బ్లాక్ స్పాట్ ప్రాంతాలను సందర్శించారు. రాజీవ్ రహదారిపై తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాల నేపథ్యంలో ప్రమాదాల నివారణకు సంబంధించి వివిధ శాఖలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. సీపీ గోదావరిఖని బి%-%గెస్ట్ హౌస్ మూలమలుపు, ఇందారం క్రాస్ రోడ్డు ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఐలాండ్‌ల ఏర్పాటు, రేడియం బ్లింకర్లు, రోడ్ స్టడ్స్, సీసీ కెమెరాల అమరిక వంటి అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన మార్పులు సూచించారు. ప్రమాదాల కారణాలను ఖచ్చితంగా గుర్తించి నివారణ చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఎక్కువ ప్రమాదాలకు కారణం. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, అని హెచ్చరించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగే వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్‌ఐలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పౌనూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కి స్థలం కేటాయింపు కోరుతూ వినతి

**జైపూర్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని పౌనూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ సోమవారం మండల కార్యాలయంలో తహసీల్దార్ వనజ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పౌనూర్‌లో 500కు పైగా ఎస్సీ కమ్యూనిటీ కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, గ్రామంలో ఒక్క కమ్యూనిటీ హాల్ కూడా లేకపోవడంతో చిన్న కార్యక్రమాల నిర్వహణ నుంచి సామాజిక సమావేశాల వరకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వివరించారు. గ్రామ ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించాలని సికిందర్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు కూడా తమ మద్దతు వ్యక్తం చేశారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కార్మికుల డాటాను పంపించాలి

**జిల్లా గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ**

**మంచిర్యాల ,17,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కార్మికుల డాటాను ప్రభుత్వానికి పంపించాలని మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ కోరారు .మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రాన్ని మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇచారు . ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కార్మికుల డాటను పంపించడం జరిగిందని, అయితే గత 30 సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ వాటర్ సప్లై , ఎలక్ట్రిషన్లు వివిధ విభాగాలలో పని చేస్తున్న కార్మికులు అనారోగ్యంతో మరియు 60 సంవత్సరాల పై బడిన వారి స్థానంలో వాళ్ల వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించే విధంగా వాళ్ల పిల్లల పేర్లు సిడిఎంఏ కార్యాలయానికి పంపించవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరామన్నారు . లేనియెడల 30 సంవత్సరాల నుంచి వాళ్ళు పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల జీవనాధి కోల్పోవడం జరుగుతుందని, వారిని దృష్టిలో పెట్టుకొని వారసత్వ ఉద్యోగం వచ్చేలాగా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరామన్నారు . 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తించదని, అందుచేత ప్రభుత్వ పరంగా వచ్చే మెడికల్, పిఎఫ్, పెన్షన్



రాకపోవడంతో వాళ్ల కుటుంబాలు రోడ్డుపైన పడే ప్రమాదం ఉన్నందున , కార్మికుల పక్షాన దయ తలచి వారికి వారసత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా తమరు 60 సంవత్సరాలు నిండిన , అనారోగ్యంతో ఉన్న కార్మికుల పిల్లల పేర్లను చీటీ కి పంపించే విధంగా మున్సిపాల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని విజ్ఞప్తి చేశామన్నారు . .తమ వినతి మేరకు సానుకూలంగా స్పందిస్తూ మున్సిపల్ అధికారులకు పంపిస్తానని కార్మికులకు మాట ఇవ్వడం జరిగిందన్నారు . కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల తమ సంఘమైన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోయల్ ఖాన్, మస్సూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటి, పులి రాజేందర్ శ్రీనివాస్, మహేష్, ఆవు నూరి సుధాకర్, సిపెల్లి సత్యనారాయణ,, ఆవుల రమేష్, ఎన్ . సాగర్, బూర్ల తిరుపతి , మహిళ నాయకురాలు బచ్చల దుర్గమ్మ, కలగూర రజిత, మడుగుల పద్మ, రాచర్ల రమ, తదితరులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటంలో అందరిని ఏకతాటి పైకి తెచ్చింది వందే మాతరం గీతం



**✦ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల ,17,నవంబర్ (ప్రజాజ్యోతి ) :**

స్వతంత్ర పోరాటంలో అందరిని ఏకతాటి పైకి తెచ్చింది వందే మాతరం గీతం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు .వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా వేడుకగా నిర్వహించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం మార్కెట్ రోడ్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు వ్యారస్థులు, ఉద్యోగులు , ప్రజలతో కలిసి సామూహిక వందే మాతరం గీతంను ఆలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలందరిని ఏకతాటిపై తీసుకువచ్చిన గీతం వందేమాతరం అని, బకీం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలందరిలోనూ పోరాటస్ఫూర్తిని రగిలించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా తలుచుకుంటున్నామని, వారి త్యాగాల వల్లే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, పురుషోత్తం జాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, రంగ శ్రీశైలం, కుర్రె చక్రవర్తి, బంగారి వేణుగోపాల్, కమలాకర్ రావు, గుండా ప్రభాకర్, వైద్య శ్రీధర్, కాశెట్టి నాగేశ్వర్ రావు, జాడి తిరుపతి, పచ్చ వెంకటేశ్వర్లు, వ్యాపారస్తులు , ప్రజలు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్‌లపై ఉక్కుపాదం

**మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** రాంగ్ రూట్ ప్రయాణాలను అరికట్టేందుకు మందమర్రి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు బురదగూడెం,అందుగులపేట జాతీయ రహదారిపై నాలుగు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేశారు. వాటిపై చర్యల కోసం వివరాలను మంచిర్యాల %ూ% కార్యాలయానికి పంపించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యతేనని, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారిని అసలు ఉపేక్షించబోమని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం నియమాలను గౌరవించాలని, 'డ్రైవ్ సేఫ్ బీ సేఫ్ ' నినాదంతో పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యకరమైన జీవన శైలికి నేచురోపతి ఎంత ఉపయోగకరం

**✦ కలెక్టరేట్ కార్యాలయంలో నేచురోపతి 8వ జాతీయ దినోత్సవ కార్యక్రమం**




**మంచిర్యాల ,17,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఆరోగ్యకరమైన జీవన శైలికి నేచురోపతి ఎంత ఉపయోగకరమని, సంస్థ వ్యవస్థాపకులు అండ్ నేచురోపతి–యోగా వైద్యురాలు డా. పోటు సమీర రెడ్డి తెలిపారు. 8వ జాతీయ నేచురోపతి దినోత్సవం సందర్భంగా, మైత్రి యోగా అండ్ నేచర్ కేర్ సెంటర్, మంచిర్యాల, సత్వ – నేచర్ కేర్, యోగా అండ్ ఆయుర్వేద రిట్రీట్, చెన్నూర్ సమన్వయంతో, మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులకు ఉచిత నేచురోపతి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య , మంచిర్యాల ఆర్ డిఓ శ్రీనివాస్, డిఎంఎచ్ఓ. డా. అనిత, డా. సుకుమార్, కె.ఎస్, జిల్లా అధికారులు, ప్రజావాణి అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డా. పోటు సమీర రెడ్డి మాట్లాడుతూ , నేచురోపతి చికిత్సల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు, ఒత్తిడి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని వివరించారు. నేచురోపతి సహజమైన, సురక్షితమైన, శాశ్వత ఆరోగ్యాన్ని అందించే పద్ధతని, అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత , జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కంటతడి: తోట సతీష్‌కు చివరి వీడ్కోలు.

**మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన తోట సతీష్ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. సతీష్ మృతి వార్త తెలుసుకున్న ఆయనతో పాటు యూనియన్ నాయకులు సత్యనారాయణ, సమ్మయ్య, సంపత్, వెంకటస్వామి, భూమయ్యా రెండోవ జూన్‌లోని ఆయన నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. సతీష్‌ను కోల్పోవడం తీరని లోటు అంటూ ఓదెలు భావోద్వేగానికి గురయ్యారు. అంతిమయాత్రలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డబ్బా గ్రామపంచాయితీలో నిధుల దుర్వినియోగం పై కలెక్టర్ కు ఫిర్యాదు..

**చింతలమానేపల్లి:నవంబర్ 17,(ప్రజాజ్యోతి):** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామపంచాయితీలో 2019వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు డబ్బా గ్రామపంచాయితీకి కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా, పన్నుల రూపంలో సుమారుగా నాలుగు (4) కోట్లు రూపాయలు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మంజూరు కాగా, అందులో దాదాపుగా 2కోట్ల పైగా అవినీతి అక్రమాలు జరిగాయని,చాలా వరకు నాసిరకం పనులు చేసి, పనులు చేయకుండానే అధికారులను గుప్పిట్లో పెట్టుకొని,%వీడీ%లు రికార్డ్ చేయించి కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడినారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తు ద్వారా సేకరించిన సమాచారం మేరకు స్థానిక డబ్బా గ్రామపంచాయితీ వాసులతో కలిసి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంతోష్ డోంగ్రె కలెక్టర్ కు ప్రజా పిర్యాదుల విభాగంలో భాగంగా ఫిర్యాదు చేశారు ప్రధానంగా ఎస్.బి.యమ్ స్వచ్ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు మంజూరు చేసినటువంటి బాత్రూం, మరుగుదొడ్ల నిధులలో డబ్బా గ్రామపంచాయితీకి 381మరుగుదొడ్లు మంజూరు కాగా,గ్రామ పంచాయితీ ఖాతాలో ?57,83,754 అక్షరాల యాభై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఏడువందల నాలుగు రూపాయలు జమ అయితే, అందులో నుంచి ?47,07,489 అక్షరాల నలభై ఏడు లక్షల ఏడువేల నాలుగువందల ఎనభై తొమ్మిది రూపాయలు తీసి ఖర్చు చేసినట్లు అందులో దాదాపుగా 30 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారనీ ఆరోపించారు.క్షేత్ర స్థాయిలో గ్రామ యువకులు కలిసి ఇంటింటికీ తిరిగి విషయాలు సేకరిస్తే కొంతమంది లబ్ధిదారులకు వారికి తెలవకుండానే వారి



జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వంటి ఎలాంటి డాక్యుమెంట్స్ పత్రాలు లేకుండానే మురుగుదొడ్లు మంజూరు చేయించి, వేరే వాళ్ళ బాత్రూంల దగ్గర ఫోటోలు కొట్టించి వాటి డబ్బులు గ్రామపంచాయతీ ఖాతాలో జమ కావడం , మరికొంతమంది లబ్దిదారులు మరుగుదొడ్డి పూర్తిగా నిర్మించి వాడుకుంటున్నారు.కానీ అలాంటి వారికి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇయ్యలేదు, ఇంకోవైపు కొంతమందికి మాత్రం సాంక్షన్ లేకున్నా వారి పేర్లమీద చెక్కులు జనరేట్ చేసి వాళ్ళ ద్వారా డబ్బులను లేపినట్లు తెలిసింది. డబ్బా గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం మంజూరు అయిన నిధులు,ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకొని వారి వద్దనుంచి దుర్వినియోగం అయిన ప్రజాధనాన్ని తిరిగి రికవరీ పద్ధతిలో స్వాధీనం చేసి మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు విన్నవిచారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఆసిఫాబాద్, నవంబర్ 17 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదవారికి వైద్య సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పేద ప్రజలకు వరం లాంటిది అని కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు,అన్నారు ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మసాదే చరణ్ కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ అసద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ కాలీమ్, రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్. రమేష్, మాజీ సర్పంచ్ కార్తీక్, తిరుపతి, చునర్కర్ దీపక్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల వైద్య చికిత్సకు ప్రభుత్వం చేస్తున్న సహాయం గొప్పదేనని, ఈ సహాయాన్ని నిజంగా



అర్హులైనవారికి చేరవేయడం తమ బాధ్యత అని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదు ఈ తహసీల్దార్ మాకొద్దు

**ఆసిఫాబాద్,నవంబర్17 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల తహసీల్దార్ పై మండలంలో పరస్పర ఆరోపణలు వస్తున్నాయి. ఖమనా గ్రామానికి చెందిన లోబడే విమల అక్రమ పట్టా చేశారని ఆరోపించారు. న్యాయం చేయాలని కార్యాలయం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం వారు కార్యాలయం చుట్టుపక్కల తిరుగుతున్న విషయం విదితమే ఇదిలావుండగా తహసీల్దార్ సమయపాలన పాటించడం లేదని దీనిపై కలెక్టర్ వెంకటేష్ కు ప్రజా వాణిలో ఫిర్యాదు చేసినట్లు మండలానికి చెందిన బాధితుడు జాబోరే మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆయన తహసీల్దార్ తీరు పట్ల వాపోయారు. కార్యాలయం చుట్టుపక్కల రెండు మూడు నెలలుగా తిరుగుతున్న తనను కనికరించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. న్యాయం చేయాలని పనులు కావడం లేదన్న కనీసం తహసీల్దార్ చూడటం లేదన్నారు. అడిగితే రేపు రా మాపురా అంటూ కాలయాపన చేస్తున్నారని చెప్పారు. తహసీల్దార్ రెండు, మూడు నెలలుగా సమయానికి కార్యాలయానికి రావడం లేదని ఆరోపించారు. మూడు నెల నుంచి రేషన్ కార్డు అప్రూవల్ కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన సమాధానం కూడా తహసీల్దార్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా తహసీల్దార్ తగు చర్యలు కలెక్టర్ తీసుకోవాలని కోరారు. కొత్త తహసీల్దార్ ని మండలానికి నియమించాలని పేర్కొన్నారు.తహసీల్దార్ వ్యవహారశైలిపై ప్రత్యేక కథనంలో మీ ప్రజాజ్యోతిలో!.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భవనాలు నిర్మించారని ఫిర్యాదు.

**జన్నారం,నవంబర్17(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 370 లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి భవనాలు నిర్మించుకున్నారని మండలంలోని ఇందనపెల్లి గ్రామానికి చెందిన నల్లపు కృష్ణ సోమవారం రోజున మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణిలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ కు ఫిర్యాదు చేశారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లపు కృష్ణ కోరారు.

## ల్లాలో రెగ్యులర్ బీసీ సంక్షేమ అధికారి నియమించండి : బీసీ సంఘాల విజ్ఞప్తి

**ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలో రెగ్యులర్ బీసీ సంక్షేమ అధికారి నియామకం చేయాలని కోరుతూ బీసీ యోజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రెగ్యులర్ బీసీ డబ్ల్యు ఓ లేకపోవడం వల్ల బీసీ సంక్షేమ హాస్టళ్లలో పర్యవేక్షణ పూర్తిగా తగ్గిపోయిందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేకపోతున్నాయని తెలిపారు. వెంటనే రెగ్యులర్ అధికారిని నియమించి సేవలు మెరుగుపరచాలని కలెక్టర్ను కోరారు. కార్యక్రమంలో బీసీ రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి పటేల్ పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సంక్షేమానికి కొత్త కమిటీ, కొత్త హామీలు.



**మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి ):** కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్, గౌరవ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం, ఉపాధ్యక్షుడిగా జల స్వామి, జనరల్ సెక్రటరీగా మంచి కట్ల హరిబాబు, జాయింట్ సెక్రటరీగా బామండ్ల అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అడిచెర్ల రాజేశం, ట్రెజరర్గా వద్దేపల్లి ఉమా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఓం ప్రకాష్ వెల్లడించారు. నూతన కమిటికి శుభాకాంక్షలు తెలుపుతూ బండి సదానందాన్ని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ద

## ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలి : కలెక్టర్కు బీసీ రైతు సంఘాల వినతి

**ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి:** ఎకరా పట్టాకు ఎటువంటి షరతులు లేకుండా 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని, అలాగే కౌలు రైతులకు ఆధార్ కార్డు ప్రతిపాదికన పత్తి కొనుగోలు చేయాలి అని కోరుతూ బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో కాపాస్ కిసాన్ యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయడంతో, మిగిలిన పత్తిని ప్రైవేట్ దళారులకు అమ్మక తప్పడం లేదు. దీంతో రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కౌలు రైతులకు పట్టా%-%పాస్ పుస్తకాలు లేకపోవడం, కాపాస్ కిసాన్ యాప్లో కౌలు రైతుల వివరాలు నమోదు చేయడానికి అవకాశం లేకపోవడం వల్ల వారు పూర్తిగా ప్రైవేట్ వ్యాపారుల దయపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి అనుకూల నివేదిక పంపి, తక్షణమే పరిష్కారం కల్పించాలని కలెక్టర్ను వారు కోరారు.

# ఓపెన్ కాస్ట్ లో పరిహారం కాజేసేందుకు కుట్ర



**కాసిపేట, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దుబ్బగూడెంలో గల కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ లో పరిహారం కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ఏళ్లుగా సాగులో ఉన్న వారికి అన్యాయం చేస్తున్నారని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం ఓపెన్ కాస్ట్ లో భూమి సాగు చేసుకున్నది మేమైతే, పరిహారం మాత్రం భూమికి సంబంధం లేని వారికి, అక్రమార్కులకు ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం శివారులోని 146 సర్వే నెంబర్ లోని 67 ఎకరాల భూములు మావి ఎన్నో ఏళ్లుగా సాగు చేశామని, కాని పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ దొంగలకు పరిహారం ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 144లో భూములకు సంబందించి పరిహారం విషయంలో రూ. 1.30 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారన్నారు. ఓసీలో దుబ్బగూడెం గ్రామస్తులు కాకుండా దొంగతనంగా పరిహారం కోసం గ్రామంలోకి వచ్చిన దొంగలకు పరిహారం ఇచ్చారన్నారు. 70 ఏళ్ల నుంచి 67 ఎకరాల్లో సాగు చేసుకున్న 25 మంది రైతులకు నష్టం చేస్తున్నారన్నారు. మాకు న్యాయం చేసే వరకు ఓపెన్ కాస్ట్ ను అడ్డుకుంటామని, ఓసీకి గ్రామాన్ని తీయనీయమన్నారు. ఇటీవల వచ్చిన వారు ఎస్టీల పేరుతో పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారని, వెంటనే అధికారులు వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న బీసీ లు, ఎస్సీలకు ఇవ్వమని, కాని భూముల్లో లేని ఎస్టీలకు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. ఇదే ఓసీలో గతంలో బీసీలు, ఎస్సీలకు పరిహారం ఇచ్చిన అధికారులు, ఇప్పుడు మాత్రం ఎస్టీలకు ఇస్తామని చెప్పి 70 ఏళ్లుగా సాగులో ఉన్న మాకు కాకుండా కొత్తగా కొంతమంది పరిహారం కాజేసేందుకు వచ్చిన వారి పేర్లు పెట్టి పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారన్నారు. కేకే ఓసీ భూముల నష్టపరిహారంలో భారీ అవకతవకలు జరిగాయనలన్నారు. దుబ్బగూడెం గ్రామ ప్రజల పూర్వీకుల నుండి సాగుచేసుకుంటూ వస్తున్న వ్యవసాయ భూములు కేకే ఓసీ ప్రాజెక్టు కారణంగా స్వాధీనం కానున్న నేపథ్యంలో నష్టపరిహారం ప్రక్రియలో తీవ్ర అక్రమాలు, అన్యాయాలు చోటుచేసుకున్నాయన్నారు. మా ఇళ్లకు సంబంధించిన నష్ట పరిహారం, ఫ్లాట్లు మాకు లభించినప్పటికీ, మా ఇళ్ల వెనక ఉన్న వ్యవసాయ భూములకు వచ్చిన రూ. 1.30 కోట్ల నష్ట పరిహారం గ్రామ ప్రజలకు ఏ రూపంలోనూ చెల్లించబడలేదన్నారు. ఈ డబ్బులు కొందరు బ్రోకర్లు, ప్రభావశీలుల చేతుల్లో మాయమైపోయయన్నారు.




# మందమర్రిలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ శిబిరం ప్రారంభం.

**మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్‌లో సి.ఎం.పి.ఎఫ్ పెన్షనర్ల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ జీవన్ ప్రమాణ పత్రం పునరుద్ధరణ కోసం 17, 18 తేదీల్లో శిబిరాన్ని సి.ఎం.పి.ఎఫ్ గోదావరిఖని అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవన్ ప్రమాణ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ఎలా పునరుద్ధరించుకోవాలో సూచనలు ఇస్తున్నామని చెప్పారు. మాజీ సింగరేణి ఉద్యోగులు తమ పి.పి.ఓ(పెన్షన్ పేమెంట్ ఆర్డర్) ప్రతులు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్ కార్డు మరియు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎ.ఐ.టి.యు.సి బెల్లంపల్లి శాఖ కార్యదర్శి దాగం మల్లేశ్, సి.ఎం.పి.ఎఫ్ ప్రాంతీయ కమిషనర్ గోవర్ధన్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్ సహా పలువురు అధికారులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# నూతన సీఐ బాధ్యతలు స్వీకరణ




**జైపూర్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** జైపూర్ సర్కిల్‌కు నూతన సీఐగా కే నవీన్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం సైబర్ క్రైమ్ విభాగం నుంచి బదిలీపై జైపూర్%-%బీమారం స్టేషన్ల పరిధిలో ఆయన పదవి చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీపడబోమని, మండలంలో చోటుచేసుకునే అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు నూతన సీఐకి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పది నెలలు నుండి ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

**ఎసీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్.**


**లక్షెట్టిపేట, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** పది నెలలుగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముల్కల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అనంతరం ఎంఈఓ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పది నెలలుగా పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు, జీతాలు, మెనూ బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులు చేసి బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం సరైనది కాదన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేం అధికారంలోకి వస్తే రూ. పది వేలు వేతనం చెల్లిస్తామని చెప్పి మాతో ఓట్లు వేయించుకొని , అధికారంలోకి వచ్చిన తర్వాత మా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వలన మాకు కిరాణా దుకాణంలో సరుకులు కూడా ఉద్దెర ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కొత్తగా 60 ఏండ్లు నిండిన కార్మికులను తొలగిస్తామంటూన్నారని,అది సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలోని ఐదు నెలల టిఫిన్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. కోడిగుడ్లను, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి కార్మికురాలికి ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పోసమ్మ, అమృత, శంకరమ్మ, లక్ష్మి, లచ్చవ్వ, మల్లేశ్వరి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కొత్త ఊపు - లంజన్వీరాలో స్లాబ్ పూజతో అభివృద్ధి వేగం









**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా :** వాంకిడి మండలంలోని లంజన్వీరా గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం మరో దశకు చేరుకుంది. ఎన్నాళ్లుగా స్వంత ఇల్లు కోసం ఎదురు చూసిన లబ్ధిదారుల కలలకు ఈ రోజు స్లాబ్ పూజతో కొత్త వెలుగు పుట్టింది. ఉదయం నుంచే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అందరూ చేరి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చారు. స్లాబ్ పూజ కార్యక్రమంలో వాంకిడి మాజీ ఉప సర్పంచ్ పేంటు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్మాణ పనులు వేగంగా జరుగుతుండటం గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం తమ జీవితాల్లో వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. లంజన్వీరా గ్రామంలో స్లాబ్ పూజతో అభివృద్ధి పరంపర కొనసాగుతున్నదనే సందేశం ప్రజల్లో కొత్త ఆశలను

# డబ్బా గ్రామపంచాయితీలో నిధుల దుర్వినియోగం పై కలెక్టర్ కు ఫిర్యాదు..

**చింతలమానేపల్లి:నవంబర్ 17,(ప్రజాజ్యోతి):** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామపంచాయితీలో 2019వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు డబ్బా గ్రామపంచాయితీకి కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా, పన్నుల రూపంలో సుమారుగా నాలుగు (4) కోట్లు రూపాయలు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మంజూరు కాగా, అందులో దాదాపుగా 2కోట్ల పైగా అవినీతి అక్రమాలు జరిగాయని,చాలా వరకు నాసిరకం పనులు చేసి, పనులు చేయకుండానే అధికారులను గుప్పిట్లో పెట్టుకొని,%వీడీ%లు రికార్డ్ చేయించి కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడినారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తు ద్వారా సేకరించిన సమాచారం మేరకు స్థానిక డబ్బా గ్రామపంచాయితీ వాసులతో కలిసి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంతోష్ డోంగ్రె కలెక్టర్ కు ప్రజా పిర్యాదుల విభాగంలో భాగంగా ఫిర్యాదు చేశారు ప్రధానంగా ఎస్.బి.యమ్ స్వచ్ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు మంజూరు చేసినటువంటి బాత్రూం, మరుగుదొడ్ల నిధులలో డబ్బా గ్రామపంచాయితీకి 381మరుగుదొడ్లు మంజూరు కాగా,గ్రామ పంచాయితీ ఖాతాలో ?57,83,754 అక్షరాల యాభై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఏడువందల నాలుగు రూపాయలు జమ అయితే, అందులో నుంచి ?47,07,489 అక్షరాల నలభై ఏడు లక్షల ఏడువేల నాలుగువందల ఎనభై తొమ్మిది రూపాయలు తీసి ఖర్చు చేసినట్లు అందులో దాదాపుగా 30 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారనీ ఆరోపించారు.క్షేత్ర స్థాయిలో గ్రామ యువకులు కలిసి ఇంటింటికీ తిరిగి విషయాలు సేకరిస్తే కొంతమంది లబ్దిదారులకు వారికి తెలవకుండానే వారి



జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వంటి ఎలాంటి డాక్యుమెంట్స్ పత్రాలు లేకుండానే మురుగుదొడ్లు మంజూరు చేయించి, వేరే వాళ్ళ బాత్రూంల దగ్గర ఫోటోలు కొట్టించి వాటి డబ్బులు గ్రామపంచాయతీ ఖాతాలో జమ కావడం , మరికొంతమంది లబ్దిదారులు మరుగుదొడ్డి పూర్తిగా నిర్మించి వాడుకుంటున్నారు.కానీ అలాంటి వారికి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇయ్యలేదు, ఇంకోవైపు కొంతమందికి మాత్రం సాంక్షన్ లేకున్నా వారి పేర్లమీద చెక్కులు జనరేట్ చేసి వాళ్ళ ద్వారా డబ్బులను లేపినట్లు తేలింది. డబ్బా గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం మంజూరు అయిన నిధులు,ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకొని వారి వద్దనుంచి దుర్వినియోగం అయిన ప్రజాధనాన్ని తిరిగి రికవరీ పద్ధతిలో స్వాధీనం చేసి మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు విన్నవించారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఆసిఫాబాద్, నవంబర్ 17 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదవారికి వైద్య సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పేద ప్రజలకు వరం లాంటిది అని కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు,అన్నారు ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మసాదే చరణ్ కలిసి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ కో–ఆప్షన్ మెంబర్ షేక్ అసద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ కాలీమ్, రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్. రమేష్, మాజీ సర్పంచ్ కార్తీక్, తిరుపతి, చునర్కర్ దీపక్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల వైద్య చికిత్సకు ప్రభుత్వం చేస్తున్న సహాయం గొప్పదేనని, ఈ సహాయాన్ని నిజంగా



అర్హులైనవారికి చేరవేయడం తమ బాధ్యత అని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదు ఈ తహసీల్దార్ మాకొద్దు

**ఆసిఫాబాద్,నవంబర్17 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల తహసీల్దార్ పై మండలంలో పరస్పర ఆరోపణలు వస్తున్నాయి. ఖమనా గ్రామానికి చెందిన లోబడే విమల అక్రమ పట్టా చేశారని ఆరోపించారు. న్యాయం చేయాలని కార్యాలయం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం వారు కార్యాలయం చుట్టుపక్కల తిరుగుతున్న విషయం విదితమే ఇదిలావుండగా తహసీల్దార్ సమయపాలన పాటించడం లేదని దీనిపై కలెక్టర్ వెంకటేష్ కు ప్రజా వాణిలో ఫిర్యాదు చేసినట్లు మండలానికి చెందిన బాధితుడు జాబోరే మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆయన తహసీల్దార్ తీరు పట్ల వాపోయారు. కార్యాలయం చుట్టుపక్కల రెండు మూడు నెలలుగా తిరుగుతున్న తనను కనికరించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. న్యాయం చేయాలని పనులు కావడం లేదన్న కనీసం తహసీల్దార్ చూడటం లేదన్నారు. అడిగితే రేపు రా మాపురా అంటూ కాలయాపన చేస్తున్నారని చెప్పారు. తహసీల్దార్ రెండు, మూడు నెలలుగా సమయానికి కార్యాలయానికి రావడం లేదని ఆరోపించారు. మూడు నెల నుంచి రేషన్ కార్డు అప్రూవల్ కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన సమాధానం కూడా తహసీల్దార్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా తహసీల్దార్ తగు చర్యలు కలెక్టర్ తీసుకోవాలని కోరారు. కొత్త తహసీల్దార్ ని మండలానికి నియమించాలని పేర్కొన్నారు.తహసీల్దార్ వ్యవహారశైలిపై ప్రత్యేక కథనంలో మీ ప్రజాజ్యోతిలో!.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భవనాలు నిర్మించారని ఫిర్యాదు.

**జన్నారం,నవంబర్17(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 370 లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి భవనాలు నిర్మించుకున్నారని మండలంలోని ఇందనపెల్లి గ్రామానికి చెందిన నల్లపు కృష్ణ సోమవారం రోజున మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణిలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ కు ఫిర్యాదు చేశారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లపు కృష్ణ కోరారు.

## ల్లాలో రెగ్యులర్ బీసీ సంక్షేమ అధికారి నియమించండి : బీసీ సంఘాల విజ్ఞప్తి

**ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలో రెగ్యులర్ బీసీ సంక్షేమ అధికారి నియామకం చేయాలని కోరుతూ బీసీ యోజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రెగ్యులర్ బీసీ డబ్ల్యూ ఓ లేకపోవడం వల్ల బీసీ సంక్షేమ హాస్టల్లో పర్యవేక్షణ పూర్తిగా తగ్గిపోయిందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేకపోతున్నాయని తెలిపారు. వెంటనే రెగ్యులర్ అధికారిని నియమించి సేవలు మెరుగుపరచాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో బీసీ రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి పటేల్ పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సంక్షేమానికి కొత్త కమిటీ, కొత్త హామీలు.



**మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి ):** కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్, గౌరవ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం, ఉపాధ్యక్షుడిగా జుల స్వామి, జనరల్ సెక్రటరీగా మంచి కట్ల హరిబాబు, జాయింట్ సెక్రటరీగా బామండ్ల అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అడిచెర్ల రాజేశం, ట్రెజరర్‌గా వద్దేపల్లి ఉమా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఓం ప్రకాష్ వెల్లడించారు. నూతన కమిటికి శుభాకాంక్షలు తెలుపుతూ బండి సదానందాన్ని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ద

## ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలి : కలెక్టర్కు బీసీ రైతు సంఘాల వినతి

**ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి:** ఎకరా పట్టాకు ఎటువంటి షరతులు లేకుండా 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని, అలాగే కౌలు రైతులకు ఆధార్ కార్డు ప్రతిపాదికన పత్తి కొనుగోలు చేయాలి అని కోరుతూ బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో కాపాస్ కిసాన్ యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయడంతో, మిగిలిన పత్తిని ప్రైవేట్ దళారులకు అమ్మక తప్పడం లేదు. దీంతో రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కౌలు రైతులకు పట్టా%–%పాస్ పుస్తకాలు లేకపోవడం, కాపాస్ కిసాన్ యాప్‌లో కౌలు రైతుల వివరాలు నమోదు చేయడానికి అవకాశం లేకపోవడం వల్ల వారు పూర్తిగా ప్రైవేట్ వ్యాపారుల దయపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి అనుకూల నివేదిక పంపి, తక్షణమే పరిష్కారం కల్పించాలని కలెక్టర్‌ను వారు కోరారు.




## వాహనదారులకు ప్రమాదం రక్షణ చర్యలు చేపట్టాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం నుంచి జోడేఘాటుకు వెళ్లే రహదారి మార్గంలో కొప్పాగూడ శివారులో రహదారికి పక్కనే ఉన్న ప్రమాదకరమైన నీటి గుంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.దీనిపై స్పందించాలని ఎత్తయిన మరియు లోతైన నీటి క్వారి వద్ద సూచిక బోర్డులు, శాశ్వత ప్రహరీ గోడ నిర్మించి వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని రాథోడ్ రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకి కలిసి సెల్ ఫోన్లలో ప్రమాదకరమైన నీటి క్వారీ స్థలాన్ని వీక్షించేలా సమస్యను వివరించనన్నారు. వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రమేష్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే సంబంధిత శాఖ ద్వారా రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాగజ్ నగర్ లో నూతన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి

**కార్మిక శాఖ మంత్రి వివేక్ కు వినతి పత్రం సమర్పించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు**

**సిర్పూర్(టి) నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి శిధిలవ్యవస్థ కు చేరిందని దాని దుస్థితి గురించి హైదరాబాద్ సచివాలయంలో ఈ రోజు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కు వివరించి వినతి పత్రం సమర్పించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు అనంతరం మంత్రితో కలిసి మాట్లాడుతూ. ఈఎస్ఐ పాతభవనం శిథిలావస్థకు చేరింద ని వెంటనే దానిని కూల్చివేసి అదే స్థలంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి ని నిర్మించి కార్మికులకు,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావా లని కోరారు.ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇచ్చిన వినతి పత్రంపై సానుకూలంగా స్పందించి న వివేక్ వెంకటస్వామి కాగజ్ నగర్ పట్టణంలో నూతన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తెలిపారు.



## పత్తి రైతులను ఆదుకోవాలని వాంకిడి తహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు

**వాంకిడి,నవంబర్ 17(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలం తహసీల్దార్ కార్యాలయంలో పత్తి రైతులను ఆదుకోవాలని కోరుతూ తహసీల్దార్ కవిత భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, వాంకిడి మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవిలి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను ఇబ్బందులు పెట్టే విధంగా తీసుకొచ్చిన నూతన విధానాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతున్నదని, అధిక వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి రైతులు చాలా నష్టపోయినారని, సకాలంలో నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.తేమ శాతం 12 నుండి 20 శాతానికి పెంచాలని, గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. సీసీఐ ద్వారా కొనుగోలు చేసే సందర్భంలో తేమ శాతం వల్ల కొనుగోలు చేయకపోవడంతో దిక్కులేక దళారులను ఆశ్రయించి పరిస్థితి నెలకొందని,ఇదే అదనుగా భావిస్తున్న దళారులు రైతులను మోసం చేసి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకున్నా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక మహేష్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి, వర్కోల్ రాకేష్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, పిప్పిరి వెంకటేష్ జిల్లా నాయకులు, ఇటాంకర్ తిరుపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



**వినతిపత్రం నందు కోరిన డిమాండ్స్.**

డిమాండ్లు:

1) రైతులకు ఊరికొయ్యల మారిన కపాస్ కిసాన్ యాప్ ను రద్దు పరచాలి

2)ఎకరాకు 12క్వింటాళ్లు పై బడి పత్తి కొనుగోలు చేయాలి

3)అధిక వర్షాల వలన తేమ శాతాన్ని 12% నుండి 20% వరకు పెంచాలి

4)అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పత్తిరైతులకు సకాలంలో నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలి

## గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాంగ్ ఉద్యోగులను ప్రతిపది కణ గిరిజన అభ్యర్ధులతో భర్తీ చేయలి.

**వాంకిడి నవంబర్ 17(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ పరిధిలో ఉన్న బ్యాక్ లాంగ్ ఉద్యోగులను గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు అటూసోర్సింగ్ ప్రతి పదికన భర్తీ చేస్తున్నారు వాటి కాళ్ల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కానీ రెన్యువల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తువున్నది అన్ని కోరేంగా మాలశ్రీ అన్నారు దీంతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు యువత ఉద్యోగుల నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగుల కాంట్రాక్టు మరియు అవుట్ సో రింగ్స్ ప్రతి పది కన్నా కొనసాగిస్తున్నారు. ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగులు వీటిలోఅంత్య అధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు. కావున ఖాళీ ఖాళీగా ఉంది సాంక్షన్ కాని వాటికి శాంక్షన్ చేసి అన్నిటిని రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని. అలాగే నాలుగేలుగా విడుదల టీ ఆర్ ఐ సి ఓ ఆరుణాలు అందక ఆదివాసి యువత నిరుద్యోగులు మిగిలిపోతున్నారు ఆదివాసి యువతకు పరిశ్రామిక వేతనాలుగా తీర్చిదిద్ది సి ఎం ఎస్ టీ ఇ ఐ సీఎంస్టెయ్ పథకం అమలు లేదు కావున రుణాలను మంజూరు చేసి ప్రభుత్వం ఆదివాసులకు న్యాయం చేయాలని మరియు సుప్రీంకోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3ని వెంటనే పునరుద్ధరించాలి ఆదివాసి నిరుద్యోగులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగులు కల్పించాలని కోరుకుంటున్నాము.నైతం రాజు జిల్లా ఉపాధ్యక్షులు. కనక సోంరాజ్. కోరేంగా. పాలిక్ రావు కిరణ్ పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ పంచశీల నగర్ లో జనవాసుల మధ్య ఉన్న వైన్ షాపును తొలగించాలని

**ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన చేసి వినతి పత్రం సమర్పించిన మహిళలు**

**సిర్పూర్ (టి) నవంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని పంచశీలనగర్లో జనావాసాల మధ్య ఉన్న వైన్ షాపును తొలగించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు మమతా రానా, కాజల్ డిమాండ్ చేశారు. ఆ గ్రామానికి చెందిన మహిళలతో కలిసి ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు.ఇక్కడినుండి వైన్స్ షాప్ తొలగించని ఎడల మహిళల లతోకలిసి ఆందోళనాలు ముమ్మరం చేస్తామని ఐద్వా మహిళ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మమతా రానా, కాజల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముంజం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ బారిన పడరాదు నషా ముక్తి అభియాన్ కార్యక్రమంలో సి ఐ సిహెచ్.అజయ్ కుమార్ వెల్లడి

ఖానాపూర్ నవంబర్ 17( ప్రజా జ్యోతి ): ఖానాపూర్ లోని విజేత పాఠశాలలో భజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని విద్యార్థులు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని, డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం




అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు లకు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కి సంబంధించిన చిత్రాలను డ్రాయింగ్ వేసి సీఐ , కమిషనర్ లకు అందజేశారు. అనంతరం విద్యార్థులను అభినందనలు తెలిపారు ఇందులో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భజరంగ్ దళ్ శాఖ సభ్యులు ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రములో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో ఘనంగా యూనిటీ మార్చ్




నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో సోమవారం సాయంత్రం యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు.ముందుగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గమధ్యంలోని వివేక్ చౌక్ లో గల స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహికంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని మొత్తం ఏకం చేశారని వివరించారు. నిజాం రాజ్యాన్ని కూడా హైదరాబాదులో స్వతంత్ర భారతదేశంలో వీలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు.నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం తర్వాత కూడా నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో కలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరువ మరువలేనిదని




తెలియజేశారు. దేశ ఐక్యత కోసం ప్రతిక్షణం పరితపించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే సూచించారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత సమగ్రత కొరకు పాటుపడాలని చెప్పారు. స్వాతంత్రం అనంతరం తన చాతుర్యంతో రాజ్యాలన్నింటినీ ఏకం చేసి, దృఢమైన భారతదేశాన్ని రూపొందించాలని అన్నారు. అంతకుముందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్రం తొలినాళ్లలో అనేక స్వతంత్ర రాజ్యాలను ఏకం చేసి సంపూర్ణ భారతదేశాన్ని స్థాపన చేశారని కొనియాడారు. భారత తొలి ఉప ప్రధానిగా, తొలి కేంద్ర హోం శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవ చేశారని వివరించారు. దాదాపు 600 వరకు చిన్న, పెద్ద స్వతంత్ర రాజ్యాలను భారతదేశంలో వీలీనం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా యూత్ ఆఫీసర్ శైలి బెల్లాల్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# బాసర లిఫ్ట్ ఇరిగేషన్ కు మహర్దశ



నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నపం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ కోసం అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని ఒక కోటి పదిహేడు లక్షల ఎనభై వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది. లిఫ్ట్ పునరుద్ధరణ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయకట్టు రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### లింగాపూర్ లో పలువురిని ప రామర్శించిన జాన్సన్ నాయక్



కడెం,నవంబర్17(ప్రజా జ్యోతి): మండలంలోని లింగాపూర్ లో పలువురు బాధితులను, బాధి త కుటుంబాలను సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గం ఇంచా ర్జీ జాన్సన్ నాయక్ పరామ ర్శించారు. లింగాపూర్ గ్రామా నికి చెందిన కడెం మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు మాదాసు నాగేష్, ఇటీవ ల కంటి శస్త్ర చికిత్స వైద్యం చే యించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తె లుసుకుని, పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు లక్క వత్తుల రాజు, కాలు శస్త్ర చికిత్స చేసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా జాన్సన్ నాయక్ వెళ్లి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దానవేణి బుచ్చన్న, దానివేణి మల్లేష్ ల అమ్మ ఇటీవల కా లంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ స భ్యులను పరామర్శించి సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ముత్తినేని శివయ్య, కుమ్మరి రంజిత్, కమ్మల స్వా మి, కసుల రాజేష్, బొంగు చిన్న వెంకన్న, పెద్దోళ్ల నర్సయ్య పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల పాటుగా రైతులు పడు తున్న సమస్యకు పరిష్కారం



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మం డలం కాప్రి గ్రామంలోని రైతు లు గత పదేళ్ల పాటు రైతులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగింద ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం కాప్రి గ్రామంలో వా గు లో ఉన్నటువంటి, కెనాల్ లో ఉన్నటువంటి నీటికి విద్యు త్ మోటర్లు ఏర్పాటు చేసి నీటి ని విడుదల చేసే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజర య్యారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పాయల్ శంకర్ మాట్లా డుతూ జైనథ్ మండలం కాప్రి రైతులు వాగు లో కెనాల్ లో ఉన్నటువంటి నీటికి విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేస్తే వాటిని వాడుకొని వ్యవసాయానికి ఉ పయోగించుకుంటామంటే, 10 పదేళ్ల పాటు డీడీలు కట్టి తిరి గినా, అధికారుల చుట్టూ తిరిగి నా ఆ రైతులు పడ్డట్టు కష్టాలు అంతా ఇంతా కాదఅన్నారు. ఆ 55 మంది రైతులు పడుతు న్నటువంటి కష్టాలు బాధలు చూసి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభు త్వం నుంచి అనుమతులు తీ సు కురావడం జరిగిందని అ న్నారు. కరెంటు సౌకర్యం ఏ ర్పాటు చేయడం జరిగింద న్నా రు . ఐదు ట్రాన్స్ఫార్మర్లు తో పా టు వందల కొద్ది కరెంటు స్థంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జైనథ్ మండలం కాఫీ రైతులకు మం చి జరిగిందన్నారు. ఇప్పుడు అర్హతలు ఎంతో సంతోషంగా వ్యవసాయం చేసుకోవడం జ రుగుతుందన్నారు. అలానే పంట చేన్లో వెళ్లేందుకు రోడ్లు సౌకర్యం లేదని, వచ్చే బడ్జెట్ సమావేశంలో ఆలోచన చేసి ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ప్రతి చేనులో నీళ్లు సౌకర్యం క ల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.రై తులకు కరెంటు ఇవ్వాలని ప్ర త్యేకంగా అనుమతి తీసుకోవ డం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధ న్యవాదాలు రైతుల తరపున తెలిపారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే కఠిన చర్యలు

-ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసిన వ్యక్తి గ్రూప్ అడ్మిన్ పై కేసు నమోదు

-శాంతిభద్రతల పరిరక్షణ జిల్లా పోలీసుల లక్ష్యం

-మత విద్వేషాలు రెచ్చగొట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు

బోథ్,సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గురుస్వామి



బోథ్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): బోథ్ పట్టణంలో బోథ్ డెవలప్మెంట్ ఫోరం అనే వాట్సప్ గ్రూపు లో ఇరు వర్గాలను రెచ్చగొట్టే లా పోస్ట్ చేసిన వ్యక్తి ఆ గ్రూపు అడ్మిన్ లపై బోథ్ పోలీస్ స్టేషన్ నందు 196, 353 బి ఎన్ ఎస్ సెక్షన్లతో కేసు నమోదు నమోదు చేసినట్లుగా బోథ్ సిఐ డి గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరాల ప్రకారం బోథ్ డెవలప్మెంట్ ఫోరం అనే వాట్సప్ గ్రూపులో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టిన బొడ్డు శ్రీనివాస్అనే వ్యక్తి ఆ గ్రూప్ అడ్మిన్ అయిన పాలిక్ రమేష్ అనే వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడినవని అన్నారు. సామాజిక మధ్యమాలలో ఇరు వర్గాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై క్రిమినల్ కంటెంట్ వచ్చే ఏ మెసేజ్ పెట్టిన వారిపై ఆ గ్రూపుల అడ్మిన్ పై చర్యలు తీసుకోబడుతాయి అని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని రెచ్చగొట్టేలా విద్వేషాలను పోస్ట్ చేసేలా ప్రవర్తించిన వారిపట్ల జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. విదేశాలలో ఉండి గ్రూపులలో పోస్టులు చేసిన వారిపై ఎల్ఓసి జారీచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఇతర దేశాలలో ఉండి ఇక్కడి గ్రూపుల నందు రెచ్చగొట్టేలా పోస్టులు చేసిన వారూ చట్టం దృష్టిలోనే తప్పించుకోలేరని తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

ఉట్నూర్,నవంబర్ 17 , (ప్రజా జ్యోతి):: ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మార్మా ట్ అన్నారు. సోమవారం ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాల యంలో నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమంలో వివిధ సమ స్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన రేఖ తనకు పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. ఇచ్చోడ మం డలం గండెబోల్ గ్రామానికి చెం దిన శాంత బాయి తనకు కిరా ణా లోన్ ఇపించాలని కోరు తూ అర్జీ సమర్పించారు. గుడి హత్నూర్ మండలం తోషం గ్రా మానికి చెందిన జరా బాయి తనకు గొర్రెల లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమ ర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరో సా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబం ధిత శాఖల సమన్వ యంతో పరిష్కరించే దిశగా చర్యలు తీ సుకోవాలని అధికారులను ఆ దేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠంగా సాగిన అయ్యప్ప ఆలయ కమిటీ ఎన్నికలు

ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ): దిలాబాద్ మండలం బెల్లూరి అయ్యప్ప ఆలయం లో ఆది వారం అయ్యప్ప స్వాముల ఆ లయ కమిటీ ఎన్నికలు ఉత్కం ఠగా సాగాయి.దీనికి అయ్యప్ప స్వాములు ఓటు వేసి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వివిధ కార్య వర్గ పదవులకు స్వాములను ఎన్నుకున్నారు. ఇందులో చం దా గణేష్, తిప్పర్తి సత్యం స్వా ములు అధ్యక్ష, ఉపాధ్యక్షులు గా గెలుపొందారు. అధ్యక్షులు గా చంద గణేష్ తన ప్రత్యర్థు లు అయిన పుప్పల నరేందర్, వేణుగోపాల్ రెడ్డి పై 342 ఓట్ల తో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఏనుగు రాకేష్ రెడ్డి తన తన ప్రత్యర్థి గరికపాటి వీర రా ఘువయ్య పై 254 ఓట్లతో గెలు పొందారు. ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి సత్యం తన ప్రత్యర్థి అయిన సూర్య నాయక్ పై 30 3 ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. సంయుక్త కార్యదర్శిగా సంకినేని నర్సింగ్ తన ప్రత్యర్థి అయిన ఎల్టి ఈశ్వర్ రెడ్డి పై 232 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. కోశాధికారిగా గౌరు లక్ష్మణ్ తన ప్రత్యర్థి అయిన సూర్య నాయక్ పై 197 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యవర్గ సభ్యులు 1 గాలోలపు శివకుమార్ తన ప్రత్యర్థు లైన బొల్లు విట్టల్, మురెల్లి వెం కటేష్ పై 161 ఓట్లతో గెలుపొం దారు. కార్యవర్గ సభ్యులు 2గా కౌడాల మధుకర్ తన ప్రత్యర్థి అయిన బక్కోల్ల అనిల్ కుమార్ పై 291 ఓట్లతో గెలుపొందారు. అధ్యక్షులు చందా గణేష్ మా ట్లాడుతూ గెలుపోటములు స హ జమని, మనమంతా అ య్యప్ప స్వామి భక్తులమని, మనమందరం స్వామి వారి సేవకు అంకితమై,అందరం కలి సి అయ్యప్ప ఆలయ అభివృ ద్ధికి కృషి చేద్దామని అన్నారు.

# ఆదివాసి గిరిజన కమిటీ ఏవోకి వినతిపత్రం సమర్పణ

సంక్షేమ శాఖలో సంవత్సరాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్‌గా భర్తీ చేయాలి

నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖలో దాదాపు 3431 ఖాళీలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగుతున్నాయని, అందులో 1600 రెగ్యులర్ పోస్టులు, ముఖ్యంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయని సంఘం నాయకులు తెలిపారు. ఈ పోస్టులను ఏజెన్సీ ప్రాంతాల అర్హులైన గిరిజన అభ్యర్థులతో రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి రిన్యూవల్ పేరుతో కాంట్రాక్టు విధానాన్ని కొనసాగించడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీ యువత నిరుద్యోగితలోనే కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. వెంటనే ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ట్రైకర్ రుణాలు నిలిచిపోవడం యువత ఉద్యోగాలు, స్వయం ఉపాధిపై ప్రభావం గత నాలుగేళ్లుగా ట్రైకర్ రుణాలు మంజూరుకాకపోవడం వల్ల వేలాది మంది ఆదివాసీ యువత స్వయం ఉపాధి అవకాశాలకు దూరమయ్యారని తెలిపారు. ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే సీఎంస్టెయ్ పథకం కూడా అమలు కాకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వెంటనే ట్రైకర్ రుణాలను పునఃప్రారంభించి, సీఎంస్టెయ్ పథకాన్ని అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది.సుప్రీంకోర్టు కొట్టివేసిన జీవో నెం. 3 ను పునరుద్ధరించాలి.ఆదివాసీ నిరుద్యోగ యువత అభివృద్ధి కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలంటే జీవో 3 పునరుద్ధరణ అత్యవసరమని నాయకులు పేర్కొన్నారు. సంఘం తరపున వినతి నిర్మల్ జిల్లా ఆదివాసీ యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పై డిమాండ్లను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించాలని సంఘం కోరింది. జిల్లా ఆదివాసి గిరిజన కమిటీ తొడసం శంభు, జిల్లా కార్యదర్శి కుడ్మేత విజయ్, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం కన్వీనర్,కమిటీ సభ్యులు కుమ్ర సంతోష్, మూటా సోని, బార్కుంట గంగారం, పంద్రం దత్తురాం, మాదవి బాపూరావు, ఆత్రం ప్రకాష్, మడవి రమేష్, నైతాం సోని రావు, మడవి ధర్మరాజు, మడవిగ్రామ్ తదితరులున్నారు



# కార్మికుల శ్రమ దోచుకుంటున్న దేశాయ్ బీడీ యాజమాన్యంపై తిరగబడ్డ కార్మిక లోకం

**1000 బీడీలకు సరిపడు నాణ్యమైన తునికాకుఇవ్వాలని ధర్నా.**

**లక్షన్ చందా, నవంబర్ 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న. దేశాయ్ బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయడంలో దేశ బీడీ యాజమాన్యం బీడీ కార్మికులను దోపిడీకి గురి చేయడం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తేదీ. 17 /11 /2025.రోజున లక్ష్మణ చందా, మండల్ వడ్యాల్.గ్రామంలో దేశయ్ బీడీ హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న. మాట్లాడుతూ రాత్రనక పగలనక రెక్కలు ముక్కలు చేసుకొని బీడీలు చేస్తుంటే దేశాయి బీడీ యాజమాన్యం తునికాకు కోత విధిస్తూ నాసిరకమైన ముక్కుదు, పలుగుడు, దొడ్డు, తుని కాకును సరపర చేస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని తెలిపారు. బీడీ యాజమాన్యం 1000 బీడీకిసరఫరా ( ముడి సరుకు)చేస్తున్న తుని కాకు వేస్తే కేవలం 600 బీడీలు మాత్రమే తయారవుతున్నాయని, మిగతా 400 బీడీలకు




తునికాకు తుట్టి పోయి కార్మికులు తమ నిజ వేతనం నుంచి కొని కంపెనీకి భర్తీ చేసి నెలకు 300 రూపాయల చొప్పున కూలి నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ దోపిడి విధానాన్ని వెంటనే మానుకోవాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. వెంటనే దిగచ్చి నాణ్యమైన తునికాకు కార్మికులకు సరఫరా చేయాలని బీడీ కార్మికులందరికీ పిఎఫ్ నంబర్లు ఐడి కార్డు ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న నాయకులు బొద్దు గౌతమి, మల్లెల వనిత, రాజు,జహీదాబేగం, ఏ ప్రీతి, కుంట లత తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాలు కొల్లగొడుతున్న రైస్ మిల్లర్లు

**తూతూ మంత్రంగా ఎన్ఫోర్స్మెంట్ సీజ్లు మళ్లీ తెరపైకి అవే రైస్ మిల్స్**

**ఖానాపూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఆస్తులు భూములు రకరకాలుగా కొల్ల కొడుతున్న ధర్మిల ఈమధ్య నిర్మల్ జిల్లాలో రైస్ మిల్లర్లు కొత్త పొంతాలు సీఎంఆర్ఎఫ్ ఎగగొట్టి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని ప్రక్కతో పట్టించి దోచుకుంటు న్నావైనం ఇటీవల వెలుగులోకి వచ్చింది ఖానాపూర్ ప్రాంతంతలోని కడెం మండలం కట్ట బాలాజీ అనే రైస్ మిల్లులో ఎన్ఫోర్స్మెంట్ దాడులు జరిపి సీజ్ చేశారు ఇందులో 2024,25 వెసంగి పంటకు సంబంధించిన 2వెల 684 మెట్రిక్ టన్నుల ధాన్యం సుమారు 6 కోట్ల 22 లక్షల కుంభకోణం జరిగినట్లు తెలిసింది ఇదేవిధంగా గత రెండు వారాల క్రితం ఖానాపూర్ మండలంలోని బిర్నంది గ్రామంలో సైతం ఒక రైస్ మిల్లర్ను సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు తప్ప వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టించి కోట్లు గడిస్తున్నారని పత్రికల్లో ప్రకటించడం తప్ప ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి సీజ్ చేసిన వాటికి సంబంధించిన యజమానుల కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆస్తులు జప్తి చేసి ప్రభుత్వంతో పాటు ప్రజలకు నష్టం కలక్కుండా చేయాలని పలువురు జిల్లా కలెక్టర్ ను ఎన్ఫోర్స్ మెంట్ అధికారులను కోరుతున్నారు జిల్లాలో సుమారు 28 రైసు మిల్లర్లు కొనసాగుతున్నాయని దీంట్లో గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు సైతం ఈ మిల్లర్ల పేరా ధాన్యాన్ని తప్పుదోవ పట్టించి కోట్లు గడిస్తూ ప్రభుత్వానికి నష్టం చేసి దోచుకున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి గతంలో



ఖానాపూర్ ప్రాంతంలోని రుద్ర, మహాలక్ష్మి, కృష్ణ రైస్, మిల్లులలో సీఎంఆర్ఎఫ్ ధాన్యం పక్కదోవ పట్టిన సంఘటనలు జరిగాయని వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లా కలెక్టర్ రాష్ట్ర సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సీజ్ చేసిన మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి ప్రభుత్వానికి గండి కొట్టిన డబ్బులను రికవరీ చేయాలనిప్రజలు డిమాండ్ చేస్తున్నారు గతంలో గండి కొట్టిన రైస్ మిల్లర్లకు రాజకీయ అండదండలు ఉన్నాయని విమర్శలు ఉన్నాయి వందల కోట్ల రూపాయలు వదిలి చిల్లరమల్లరగా వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులను 10 క్వింటాళ్లు 15 క్వింటాలను పట్టుకొని వార్ని రాసి రంపన పెడుతున్నారన్న ఆరో పనులు అనేకంగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు బడా రైస్ మిల్లర్లపై డేగ కన్ను వేసి అక్రమ డబ్బులు ప్రభుత్వానికి నష్టం చేసినవి రికవరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నరు

# ఆదిలాబాద్ లో వయోవృద్ధుల ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థాని క ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణం నుంచి జగ్జీవన్ రామ్ చౌక్ వరకు వయోవృద్ధు ల నడక ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ లో పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. జి ల్లా వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు, సంక్షేమ శాఖ అధికా రులు, సిబ్బంది కలిసి ర్యాలీ లో పలు అవగాహన సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికా రి జే. శ్రీనివాస్, అధికారులు యశోద, జిల్లా సమైక్య అసోసి యేట్ అధ్యక్షులు గంగాధర్, స భ్యులు దయాకర్ రెడ్డి, ఈ. ప్ర కాష్, శ్యామ్ రాజ్ గౌడ్, ఆర్. కిషోర్, దేవన్న, పోశెట్టి తదిత రులు పాల్గొన్నారు.






# కార్తీక మాసం చివరి సోమవా రం

**సిరిచెల్మ మల్లన్నకు పోటెత్తిన భక్తులు**

**ఇచ్చోడ రూరల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** కార్తీక మాసం చివరి సోమవా రం కావడంతో ఇచ్చోడ మండ లంలోని మారమూల పురాత న శివాలయానికి భక్తులు పోటె త్తారు.అదిలాబాద్ జిల్లా ఇచ్చో డ మండలంలోని సిరిచెల్మ గ్రామంలో గల అతి పురాతన ప్ర సిద్ధ శైవ క్షేత్రంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉమ్మడి ఆదిలా బా ద్ జిల్లా నుండే కాకుండా సు దూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యే క పూజలు చేశారు. గత కొంత కాలంగా భారీ వర్షాల వల్ల ఆల యం చుట్టూ ఉన్న చెరువు నీ టితో నిండి పోయింది. ఆల యం లోనికి వెల్లడానికి దారి లేకుండా పోయింది. ఆలయం చుట్టూ నీరు ఉండడంతో ఆల యానికి వెళ్ళేందుకు ఆలయ క మిటీ సభ్యులు పుట్టి ఏర్పాటు చేశారు. ఈ పుట్టి (నాటు పడ వ) ద్వారా భక్తులు ఆలయం లోనికి వెళ్లి పూజలు చేస్తున్నా రు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ అతి పు రాతనమైన సిరిచెల్మ మల్లన్న ఆలయం పై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ఉన్నతా ధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం ఆలయం లో కి వెళ్లి పూజలు చేసేందుకు తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయాలని కోరారు.

# బెల్లూరి అయ్యప్ప సేవా సం ఘం కార్యవర్గాన్ని అభినందిం చిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణ సమీపం లోని బెల్లూరి అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అభినందించా రు. ఆదివారం రాత్రి వరకు జరి గిన ఎన్నికల్లో చాందా గణేష్ ప్యానెల్ విజయం సాధించగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నూతనంగా ఎన్నుకున్న అ ధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతన కార్యవర్గానికి శాలు వాలు కప్పి సన్మానించారు. సే వా సామాజిక దృక్పథ%శీ%తో పా టు ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమా ల్లో అయ్యప్ప సేవా సంఘం ముందు వరుసలో నిలుస్తుంద ని అన్నారు. సంఘానికి తన వంతు చేయూతని కూడా అం దిస్తానని తెలిపారు.



# క్షేత్రస్థాయిలో పకడ్బందీగా బిజి నెస్ ప్లాన్ తయారు చేయాలి

**గుడి హత్నూర్, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** క్షేత్రస్థాయిలో బిజినెస్ ప్లాన్ ను పకడ్బందీగా తయారు చే యాలని గుడిహత్నూర్ బ్లాక్ ఎంఈడి ఏపిఎం రాపల్లి వార్ స్వామి ఎంఈడి సిఆర్పి, సీసీ లను కోరారు. సోమవారం మ ధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా గు డిహత్నూర్ మండల కేంద్రం లోని గుడిహత్నూర్ ఎంఈడి బ్లాక్ చంద్రోదయ మండల స మాఖ్య కార్యాలయంలో గుడి హత్నూర్ ఎంఈడి బ్లాక్ పరి ధిలోని గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాల ఏపీఎంలు, సీసీ లు, సిఆర్పి లతో బిజినెస్ ప్లాన్ తయారీపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా బ్లాక్ ఏపీఎం స్వామి మాట్లాడుతూ బిజినెస్ ప్లాన్ అనేది మూడు రకాలుగా ఉం టుందని ఒకటి మ్యాను ఫ్యా క్చరింగ్ ఫుడ్ ప్రాసెసింగ్, రెండ వది సేవా రంగము, మూడవది వ్యాపారం పై మూడు రంగాల లో బిజినెస్ ప్లాన్ ఏ విధంగా తయారు చేయాలి, ఉత్పత్తి వి వరాలలో నాణ్యత గల పప్పు లు, మసాలా, నూనె ఉపయో గించి ఆరోగ్యకరమైన బాపట్ల తయారీ ప్రమాణాలను ఏ వి ధంగా అనుసరించాలి, ఏ వి ధంగా పొందాలి, ఫెసా లైసెన్స్ ఏ విధంగా పొందాలి, వాటి కా వలసిన రుసుము ఎంత.... వా టి పై అవగాహన కల్పించారు. వ్యాపార రంగంలో లోకల్ మా ర్కెట్, సూపర్ మార్కెట్ లో కి రాణా దుకాణాలు హోటళ్లో స్కూల్లు. యూనిటీ స్థలం యం త్రాలు సాంకేతికత ప్రొడక్షన్ కె పాసిటీ, మోడీ సరుకులు మ్యా న్ పవర్ మార్కెటింగ్ విశ్లేషణ ట్రేడ్ ప్రాక్టీస్ డిమాండ్ ఫైనాన్షి యల్ ఇన్కమ్, ఎక్స్పెండిచర్ సెల్ఫ్ రెవెన్యూ ఫర్ మంత్ త దితర అంశాల పైన స్పష్టంగా వివరించారు. ప్రతి ఒక్క సి ఆర్ పి క్షేత్రస్థాయిలో సిసి, వివోఏ, తో ఆ గ్రామంలో సమావేశం ఏ ర్పాటు చేసి ఆ గ్రామంలో ప్రస్తు తం ఉన్న



వ్యాపారాలు ప్రస్తు తం వాటి పరిస్థితి ఇంకా అక్క డి లేని కొత్త వ్యాపారాలు వివ రాలను గ్రామస్తులతో గ్రామ సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఉ న్న బిజినెస్ మార్కెట్ డిమాం డ్ బట్టి ఆ గ్రామంలో లేని వ్యా పారాలు వివరాలను సేకరించి ఆ వ్యాపారం చేయడానికి ముందుకు వచ్చే మహిళా సం ఘ సభ్యులు వివరాలను స్ప ష్టం గా సేకరించి బిజినెస్ ప్లాన్ తయారు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఒకటికి పది సా ర్లు సంఘ సభ్యులను ఎంపిక చేయాలని గతంలో వారు తీ సుకున్నారు. సక్రమంగా తిరిగి కడుతున్నారా లేరా గతంలో తీసుకున్న రుణాలతో బిజినెస్ లు వ్యాపారాలు చేస్తున్నారా లేరా ఆ వ్యాపారాలతో ఏమైనా అభివృద్ధి చెందారా లేరా తీసుకున్న అప్పులు అన్ని రకాల అప్పులు సక్రమంగా కడుతున్నారా లేరా. ఈ సమావేశంలో డిఆర్డిఏ నాన్ ఫామ్ ఏపిఎం మాధవ్, ఇచ్చో డ ఏపీఎం జగదీశ్వర్, గుడిహ త్నూర్ ఏపీఎం సుజాత గుడి హత్నూర్ ఇచ్చోడ సీసీలు మే డ్ ఓ ఎస్ ఎఫ్ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు నిబంధనలు రద్దు చేయాలనీ కలెక్టర్‌కు వినతి

**ఆసిఫాబాద్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:** సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు నిబంధనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో, పత్తి ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనాల్సిన ప్రస్తుత నిబంధనను రద్దు చేసి, గతంలో ఉన్న విధానం ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలని కోరారు. ప్రణయ్ తెలిపారు, రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటపై ప్రకృతి పరిస్థితులు, మరోవైపు సీసీఐ కొనుగోలు పరిమితులు కారణంగా తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పాత విధానంలో ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొని మిగతా పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు అమ్మాల్సి వస్తోంది. దీనివల్ల రైతులు క్వింటాలకు 2,000కు పైగా నష్టపోవడానికి అవకాశం



ఉంది అని పేర్కొన్నారు. వినతిపత్రంలో ప్రభుత్వం వెంటనే ఈ నిబంధనను రద్దు చేసి, యథావిధంగా ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నేతలు మెంగ్రే ఆకాష్, మేకర్తి అరుణ్, పిప్పిరి సమ్మన్నా, దాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరిని దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**యిసిర్పూర్ (టి) నవంబర్ 4, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ప్లాంటేషన్ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీని గుర్తు తెలి యని వ్యక్తులు దొంగలించినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు తెలిపారు.వెంటనే విషయా న్ని ఉన్నతాధికారులకు తెలియ జేయగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ నుండి డాగ్ స్క్వాడ్ బృందాన్ని పంపించారని అన్నారు.డాగ్ స్క్వాడ్ బృందం నేరస్థుల కోసం వెతుకగా అవి దుబ్బగూడ,నవె గాం గ్రామాల వైపు చూపెట్టడం జరిగిందని అన్నారు.త్వరలోనే నేరస్థులను గుర్తించి వారిపై చట్ట



ప్రకారం కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అటవీశాఖ సెక్షన్ అధికారి మోహన్ రావు తెలిపారు. రేపటి నుండి వారం రోజుల పాటు డాగ్ స్క్వాడ్ బృం దం సిర్పూర్(టి) లోనే ఉంటుం దని అన్నారు.అటవీ ప్రాంతంలో వివిధ నేరాలకు సంబంధించిన నేరస్థులను గుర్తించడానికి తనిఖీ లు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా దుబ్బ గూడ,నవెగాం గ్రామాల్లో అవగా హన సదస్సు వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ అనిల్ మరియు వాచర్లు పాల్గొన్నారు.




# అర్జునీ లో హాస్టల్ భవనానికి భూమి పూజ చేసిన ఎంపీ జీ నగేష్

**గాదిగూడ, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవ లక్ష్మీ తో కలిసి గదిగూడ మండలంలోని అర్జుని (కొలం గూడ) గ్రామం లో హాస్టల్ భవణ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కేంద్ర ప్ర భుత్వం ? 2 కోట్ల 75 లక్షల జన్మాన్ నిధులతో నిర్మించ త లపెట్టిన ఈ హాస్టల్ భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో నగేష్ తో పాటు గాది గూడ మండల పార్టీ అధ్యక్షు దు యశ్వంత్, మాజీ జెడ్పీటీసీ సోము, మాజీ ఎంపీటీసీ నాగో రావు, నాయకులు వెంకటేష్, రవి, నటరాజ్ తదితరులు పా ల్గొన్నారు.

# ఆదిలాబాద్ కు కేటీఆర్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** నేడు (18 న) ఉదయం ఆదిలా బాద్ జిల్లా కేంద్రానికి బి ఆర్ ఎ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ రానున్నారు. ఈ మేరకు కేటీఆర్ పర్యటన ఖరారు అ యినట్లు పార్టీ వర్గాలు తెలి పా యి. కెటిఆర్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఉద యం 10.30 గంటలకు అది లాబాద్ మార్కెట్ యార్డ్ కు చే రుకున్న అనంతరం ఉదయం 11.00 గంటలకు – సీసీఐ మేనే జర్ ని కలుస్తారు. రైతులు ఎ దుర్కొంటున్న సమస్యలను తె లుసుకొని పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యమాన్ని రచి స్తారని పార్టీ నాయకులు తెలి పారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడుతారని వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడి గృహప్రవేశం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** సాత్నాల మండలం మేడిగూడ (ఆర్) గ్రామంలో ఇందిరమ్మ ఇ ళ్లు లబ్ధిదారులు ఏనుగు వెంక ట్ రెడ్డి దంపతుల నూతన గృ హ ప్రవేశానికి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. సోమ వారం జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు రిబ్బన్ కట్ చేసి దంపతులచే నూతన గృహ ప్రవేశం చేయించారు. ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కృషితో గ్రామానికి 29 ఇందిర మ్మ ఇండ్లు మంజూరు అయ్యా యని తెలిపారు. ఇందులో కొ న్ని పలు దశల్లో నిర్మాణాలు కొ నసాగుతున్నాయన్నారు.ఇంటిస్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఇ చ్చిన హామీ ప్రకారం 5 లక్షల తో ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తుం దని తెలిపారు.గతంలో ప్రస్తు తం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రమే అన్నారు.ఈ కార్యక్ర మంలో గౌతమ్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, క్యాతం శివప్రసాద్ రెడ్డి ,భూమన్న, శామ్, అల్చేట్టి నాగన్న, షకీల్, కయ్యుమ్, వసంత్,తుడుం రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** బాధితుల సమస్యల పట్ల బా ధ్యతగా వ్యవహరించి వారి స మస్యలను సత్వరమే పరిష్క రించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పో లీసు ముఖ్య కార్యాలయం నం దు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వ హించిన జిల్లా ఎస్పీకి, జిల్లా న లుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యా దులను సమర్పించి వారి సమ స్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెం టనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదే శించారు. ఈరోజు పోలీసు ము ఖ్య కార్యాలయానికి 23 ఫిర్యా దులు అందజేయని తెలిపారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ కి సమాచారం అం దించాలన్న ఫిర్యాదులను తెలి యజేయాలన్న వాట్సప్ ద్వా రా 8712659973 నెంబర్ కు సంప్రదించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయని తె లిపారు. ముఖ్యంగా అసాంఘి క కార్యకలాపాల సమాచారం, నేరస్తుల సమాచారం, గంజా యి మాదకద్రవ్యాల సమాచా రం, ప్రజలకు ఎలాంటి సమ స్యలు ఉన్న వాట్సాప్ సందేశం ద్వారా సంప్రదించవచ్చని తెలి పారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదిత రులు పాల్గొన్నారు.

# వెళ్లగొడితే వెళ్లిపోయ్యేందుకు సిద్ధంగా లేం

**ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఉట్నూర్, నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచే ఆదివాసీ బిడ్డ లం అడవులలో నివాసముం టూ జీవనం కొనసాగిస్తున్నా మని, ప్రభుత్వాలు చట్టాలను వారికి అనుకూలంగా మర్చు కోని ఇప్పుడు తమల్ని ఇళ్లు నిర్మించుకోకుండా అటవీ ప్రాం తాల నుంచి వెళ్లగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని వారు వెళ్లగొడితే తాము వెళ్లిపో య్యేందుకు సిద్ధంగా లేమని ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడప సొనేరావ్ హెచ్చరించారు. ఆదివాసీ కొలాం కులస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ముందు ర్యాలీగా ఐటీడీఏ కార్యాలయానికి చేరుకున్నారు. తమ అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయని అంటూ ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేకు తమ సమస్యలు తెలియవా, తాము ఆయనకు ఓట్లు వేయలేదా..ఆయన ఆదివాసీ ఎమ్మెల్యే కదానని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొడప సొనేరావ్ మాట్లాడుతూ అధికారులు పీవీటీజీల అభివృద్ధికి సహకరిస్తామని అంటునే పక్కా ఇళ్లు నిర్మాణం చేసుకోకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఇళ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తే ఉన్న గుడిసేను తొలగించి చలిలో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాము ఏమీ వలసవాదులం కదాని, తాతా, ముతత్తాల కాలం నుంచి అటవీ ప్రాంతాలలో నివాసముంటున్నామన్నారు. 1930, 1947, 1956 కంటే ముంద నుంచి ఎవరు అటవీ ప్రాంతాలలో నివాసముంటున్నారో ప్రభుత్వాలు తెలుసుకోవాలన్నారు. ఆదివాసులను అధ్యాయనం చేసే చట్టాలు, రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అసలు అటవీ దొంగలను అధికారులు పట్టుకోకుండా బలవంతంగా ఫొటోలు తీసి అమాయకులైన కొలాం కులస్తులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.



ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్‌తో కలిసి ధర్నా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో నివాసముంటున్న ఆదివాసులకు ఇబ్బందులకు గురి చేయడం, అభివృద్ధిని అడ్డుకుంటే చెట్లకు కట్టేసి కొడతామని గతంలోనే అధికారులకు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని అన్నారు. పీవీటీజీల సమస్యలపై సీఎంతో పాటు సంబంధిత అటవీ శాఖ మంత్రితో మాట్లాడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో పాటు ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకు రావాలన్నారు. పీవీటీజీల ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.75 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 1.75 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండి ఆదివాసుల సమస్యలపై అధికారులతో గొడవ పడుతునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్ర రాజు, గౌరవ అధ్యక్షుడు టేకం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు మడావి గోవింద్ రావ్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం జలపత్‌రావ్, టేకం గణేష్, మడావి కిషన్, మహిళ సంఘం నాయకురాలు నాగుబాయి, లక్ష్మీబాయి, రాజ్‌గొండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషం రావ్, ఆదివాసీ సంఘాల నాయకులు టేకం వసంత్‌రావ్, కుర్సేంగే తానాజీ, పుర్క బాపురావ్, పెందూర్ పుష్పరాణి, రితేష్ రాథోడ్, సెడ్మకి ఆనంద్‌రావ్, కొడప రాము, కుమ్ర జలపత్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 17, (ప్రజా జ్యోతి)ూ:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుం దని, సామాన్య ప్రజలకు అం దుబాటులో ఉండే విధంగా సాండ్ బజార్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవా రం ఆదిలాబాద్ జిల్లా, పరిసర ప్రాంత గ్రామాలలో ఇసుక అక్ర మ రవాణాను అరికట్టేందుకు, సామాన్య ప్రజలకు ఇసుక అం దుబాటులో ఉండే విధంగా ఉ ట్నూర్ పట్టణంలో సాండ్ బ జార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, సామాన్యులకు అందుబాటు లో ఇసుకను ఉంచేందుకు చ ర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా అందరికీ అవ సరమైన ఇసుక సులభంగా లభ్యమయ్యే విధంగా ఏర్పా ట్లు చేయడం జరిగిందని, ఇం దిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇక్కడ ఇసుక పొందే అవకా శం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంటి యజమాని ఇళ్లు నిర్మాణానికి కావలసిన ఇసుకను ఆన్ లైన్ లో నమో దు చేసుకునేందుకు %ట్ట్రజూం://ఖుఅన్.వశ్రీఖుఅస్త్రుఖుఖు.స్త్రశీజ.ఱఅ%/ లో, మొబైల్ నెం బర్ 9951176515 లో సంప్ర దించవచ్చని తెలిపారు. అనం తరం ప్రాజెక్ట్ అధికా రి, ఖానా పూర్ నియోజకవర్గ శాసనస భ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఉట్నూర్ మండల కేంద్రంలోని బొపాయి చెరువులో ఉచిత చేప పిల్లలని విడుదల చేశా రు. మత్స్య సొసైటీలు, మ త్స్య కారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లలను ఉచి తంగా పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకొని మత్స్యకారులు ఆర్థికం గా అభివృద్ధి చెందాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో సం బంధిత అధికారులు తదితర లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 17, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యల్ని పరిష్కరించ డానికి సత్వర చర్యలు తీసుకో వాలని ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ లు ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వహించిన ప్ర జావాణి కార్యక్రమంలో అదన పు కలెక్టర్లు శ్యామల దేవి, రాజే శ్వర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్లు సూచించారు. మండలాల వా రీగా పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులను సమీక్షించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త క్షణ చర్యలు చేపట్టాలని ఆదే శించారు. ఇందిరమ్మ ఇళ్లు, పె న్షన్లు, ఉపాధి, భూభారతి స హా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 82 దరఖాస్తులు అం దాయని, వాటిని శాఖల వారీ గా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తు దారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, వి విధ శాఖల అధికారులు, సి బ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే లా కృషి చేయాలి





ధైర్యంగా తమ సమ స్యలను పోలీసు అక్క అనే తోబుట్టువుకు తెలియజేస్తున్నారని, జిల్లా పోలీసు యంత్రాంగం సత్వర చర్యలతో వారం రోజులలో 8 ఈ పెట్టి కేసులు నాలుగు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు రక్షణగా జిల్లా పోలీసు వ్యవస్థ ముందుందని తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. మహి ళలకు రక్షణగా ఆదిలాబాద్ షీ టీం, పోలీసు అక్క, జిల్లా పోలీ సు వ్యవస్థ 24 గంటలు అం దుబాటులో ఉంటాయని డయ ల్ 100 ద్వారా లేదా 8712659953 అనే నెంబర్ ద్వారా సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. మహిళలు విద్యార్థినులకు పాఠశాలలో లేదా కళాశాలలో, ఇంటికి వెళ్లే దారి మార్గంలోనైనా ఎలాంటి ఇబ్బం దులకు, ఈవ్ టీజింగ్లకు గురైన ధైర్యంగా తెలియజేయాలని సూచించారు. మహిళలకు మ హిళల పట్ల ఉన్న చట్టాలు, ఫో క్సో చట్టం అంశాలపై సవివ రంగా వివరించారు. విద్యా ర్థు లు తమ తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలు పాటించే లా, వాహన నియమ నిబంధ నలు పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎంచుకున్న ఏ ఏ రంగంలోనైనా కష్టపడితే ఆ రంగంలో ఉన్నత శిఖరాలకు అందుకోవచ్చని, ఎంచుకున్న రంగం ఉత్తమమైనదిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డి ఐ ఈ ఓ జాదవ్ గణేష్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, కళాశా ల ప్రధానోపాధ్యాయుడు సూర త్ సింగ్, షీ టీం బృందం, పోలీ సు అక్క, పోలీసు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు డ్రగ్స్ బారిన పడరాదు నషా ముక్తి అభియాన్ కార్యక్రమంలో సి ఐ సిహెచ్.అజయ్ కుమార్ వెల్లడి

ఖానాపూర్ నవంబర్ 17( ప్రజా జ్యోతి ): ఖానాపూర్ లోని విజేత పాఠశాలలో భజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని విద్యార్థులు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని, డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం



అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు లకు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కి సంబంధించిన చిత్రాలను డ్రాయింగ్ వేసి సీఐ , కమిషనర్ లకు అందజేశారు. అనంతరం విద్యార్థులను అభినందనలు తెలిపారు ఇందులో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భజరంగ్ దళ్ శాఖ సభ్యులు ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రములో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాసర లిఫ్ట్ ఇరిగేషన్ కు మహర్దశ



**నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నపం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ కోసం అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని ఒక కోటి పదిహేడు లక్షల ఎనభై వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీనికి సంబందించిన జివోను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది. లిఫ్ట్ పునరుద్ధరణ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయకట్టు రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## లింగాపూర్ లో పలువురిని ప రామర్శించిన జాన్సన్ నాయక్



**కడెం,నవంబర్17(ప్రజా జ్యోతి):** మండలంలోని లింగాపూర్ లో పలువురు బాధితులను, బాధి త కుటుంబాలను సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గం ఇంచా ర్జీ జాన్సన్ నాయక్ పరామ ర్శించారు. లింగాపూర్ గ్రామా నికి చెందిన కడెం మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు మాదాసు నాగేష్, ఇటీవ ల కంటి శస్త్ర చికిత్స వైద్యం చే యించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తె లుసుకుని, పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు లక్క వత్తుల రాజు, కాలు శస్త్ర చికిత్స చేసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా జాన్సన్ నాయక్ వెళ్ళి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దానవేణి బుచ్చన్న, దానివేణి మల్లేష్ ల అమ్మ ఇటీవల కా లంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ స భ్యులను పరామర్శించి సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ముత్తినేని శివయ్య, కుమ్మరి రంజిత్, కమ్మల స్వా మి, కసుల రాజేష్, బొంగు చిన్న వెంకన్న, పెద్దోళ్ల నర్సయ్య పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.